# Namaste Telangana

## 2011 మెయిన్స్ పరీక్షా కేంద్రం ఎంపిక పొడిగింపు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్‌లో నిర్వహించనున్న 2011 గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షా నగరం ఎంపిక గడువును మరింత పొడిగిస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. హైదరాబాద్, వరంగల్‌లలో నిర్వహించనున్న ఈ పరీక్షకు సంబంధించిన ఎంపికను ఈ నెల 28 వరకు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ లో చూసుకోవాలని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి పార్వతీ సుబ్రమణియన్ తెలిపారు. ఎలాంటి ఆప్షన్ పెట్టుకోని వారికి హైదరాబాద్ కేంద్రంగా పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. సెప్టెంబరు 13 నుంచి 23వ తేదీ వరకు 2011 గ్రూప్ 1మెయిన్స్ పరీక్ష జరుగనున్న సంగతి తెలిసిందే.